



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 283 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 19 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 283 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 19 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## బీసీ రిజర్వేషన్లపై కేసులు వేస్తే చరిత్రహీనులే

### సీఎం చంద్రబాబు హెచ్చరిక

- బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరణ
- మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నిక ఇకపై ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహణ
- గత ప్రభుత్వం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని చంద్రబాబు విమర్శ
- రాష్ట్రంలో జిల్లా ప్రజా పరిషత్‌ల సంఖ్యను 13 నుంచి 28కి పెంచాలని నిర్ణయం



పెన్ పవర్ డెస్క్:బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణపై ఎవరైనా కోర్టుకు వెళ్లి కేసులు వేస్తే, వారు చరిత్రహీనులుగా మిగిలి పోతారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ కూటమి ప్రభు త్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవాలని చూసే శక్తులను ప్రజానీకం, చరిత్ర క్షమించవని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రసంగించిన ఆయన, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, తమ ప్రభుత్వ లక్ష్యాలను సవివరంగా ప్రకటించారు.

**కూటమి కేబినెట్ కీలక నిర్ణయాలు**

బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసం రాష్ట్ర మంత్రివర్గం మూడు కీలక నిర్ణయాలు తీసుకుందని చంద్రబాబు తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం

- మిగతా 2లో

## మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి

### విశాఖలో బీజేపీ శ్రేణులకు నితిన్ నబిన్ పిలుపు

- ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని నితిన్ నబిన్ ఆరోపణ
- కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలను పదేపదే అవమానిస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ ఒక పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడని ఎద్దేవా
- యువత ఆకాంక్షలపై దృష్టి సారించాలని పార్టీ నేతలకు సూచన



పెన్ పవర్ డెస్క్: దేశంలోని ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేతలు ఉపయోగిస్తున్న అనుచిత భాషపై పార్టీ శ్రేణులు సంయమనం పాటిస్తూనే, పార్టీ గౌరవానికి భంగం కలగకుండా దీటుగా సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఆంధ్రప్ర దేశ్ బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజాస్వా మ్య వ్యవస్థలను

- మిగతా 2లో



### భోగాపురం వెళ్లాల్సిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- శంషాబాద్-భోగాపురం ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు
- ఈ-మెయిల్ ద్వారా అధికారులకు అందిన సమాచారం
- ఎయిర్‌పోర్టులో సీఐఎస్ఎఫ్ విస్తృత తనిఖీలు
- బెదిరింపు మెయిల్‌పై నిఘా వర్గాల ఆరా

పెన్ పవర్ డెస్క్:శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం సాయంత్రం బాంబు బెదిరింపు

- మిగతా 2లో

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా వర్ల రామయ్య, దళవాయి రమ

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా వర్ల రామయ్య, దళవాయి రమాదేవి పేర్లు ఖరారు
- అభ్యర్థుల ఎంపికకు ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్
- ఆమోదం కోసం గవర్నర్ వద్దకు చేరిన దస్త్రం
- సీనియారిటీకి, పార్టీ సేవకు గుర్తింపునిచ్చిన టీడీపీ అధిష్ఠానం
- గత ఎమ్మెల్సీల పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థుల ను ఖరారు చేసింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నేత వర్ల రామయ్య, అనంతపురం జిల్లాకు

- మిగతా 2లో

## పెట్టుబడుల్లో ఏపీ దూకుడు.. దేశంలోనే 2వ స్థానం

### చంద్రబాబు విజన్ వల్లేనన్న మంత్రి లోకేశ్



- నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీకి దేశంలో 2వ స్థానం
- కేవలం 24 నెలల్లోనే 9వ స్థానం నుంచి రెండో ర్యాంకుకు చేరిన రాష్ట్రం
- సీఎం చంద్రబాబు నాయకత్వమే కారణమన్న మంత్రి లోకేశ్
- స్పష్టమైన విజన్, పారదర్శక పాలనే విజయానికి మూలమని వెల్లడి
- ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు ఏపీపై ఉందని వ్యాఖ్య

- మిగతా 2లో

## దేవాలయ ఉద్యోగాల్లో రాయలసీమకు అన్యాయం జరగలేదు



- రాయలసీమలోని ప్రధాన దేవాలయాల్లో 172 నియామకాలు చేపట్టామన్న ఆనం
- ఉద్యోగాల నియామక ప్రక్రియలో జోనల్ విధానం లేదని స్పష్టీకరణ
- ఖాళీలన్నీ నిబంధనల ప్రకారమే భర్తీ చేస్తున్నామని వెల్లడి

- మిగతా 2లో



## సీఎం విజయ్ కార్యాలయం మార్పుపై దుమారం..

### టెండర్లలో అవినీతి జరిగిందంటూ ప్రతిపక్షాల మండిపాటు

- సీఎం విజయ్ కార్యాలయం ఫోర్ట్ సెయింట్ జార్జ్ నుంచి నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైకి మార్పు
- రూ. 5.5 కోట్ల టెండర్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ బీజేపీ, డీఎంకే ధ్వజం
- పాలనలో పారదర్శకత లోపించిందని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన కార్యాలయాన్ని ఫోర్ట్ సెయింట్ జార్జ్ నుంచి నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైకి మార్చాలని తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. సీఎం సిబ్బందికి సౌకర్యవంతమైన పని వాతావరణం కల్పించేందుకు ఈ మార్పు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించగా... కొత్త ఆఫీసు పనుల కోసం కేటాయించిన

- మిగతా 2లో

## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం..

### బీసీ రిజర్వేషన్లు, ప్రత్యక్ష ఎన్నికలకు ఆమోదం!

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు ఆమోదం
- పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్
- డెడికేటెడ్ కమిషన్ నివేదికపై లోతుగా చర్చించి నిర్ణయం
- సుమారు 55కు పైగా అజెండా అంశాలపై కేబినెట్‌లో సమీక్ష



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సుదీర్ఘ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రధానంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలన్న నిర్ణయానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం, ఇతర స్థానిక సంస్థల్లో 33.50 శాతం

- మిగతా 2లో

## వందేమాతరం అలా పాడటం నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి

- వందేమాతరం వివాదంపై స్పందించిన ఖర్గే
- సోనియా, రాహుల్‌పై ఫిర్యాదును ప్రశ్నించిన ఖర్గే
- గాంధీ, నెహ్రూ పాడిన వందేమాతరమే పాడామని వివరణ
- అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వందేమాతరం వివాదంపై తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేయడాన్ని ప్రశ్నించారు. తాము పాడిన వందేమాతరం కొత్తది కాదని చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్

- మిగతా 2లో

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం

- భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత
- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ



- మిగతా 2లో

## ఉరి ద్వారానే మరణశిక్ష అమలు కొనసాగింపు



- ఉరి శిక్షకు బదులుగా తక్కువ బాధ కలిగించే పద్ధతులను అమలు చేయాలంటూ పిటిషన్
- ఉరి తీయడం ద్వారా మరణశిక్ష విధించే పద్ధతే చెల్లుబాటు అవుతుందన్న సుప్రీంకోర్టు
- ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించే స్వేచ్ఛ కేంద్ర ప్రభుత్వానికి ఉందని వ్యాఖ్య

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# తమ ఓట్లను జనసేన కాపాడుకోలేకపోతుందా?

జనసేనకు బూత్ స్థాయిలో కమిటీలు లేవు. మిగిలిన పార్టీల తరహాలో స్ట్రాంగ్ గా లేకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గట్టెక్కగలుగుతామని ఆ పార్టీ నేతలే అభిప్రాయ పడుతున్నారు. పార్టీ పెట్టిన ఇన్నాళ్ల నుంచి జనసేన క్షేత్ర స్థాయిలో బలపడలేదు. ఆ ప్రయత్నమూ పవన్ కల్యాణ్ చేయలేదు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో బూత్ లెవెల్ కమిటీ అవసరాన్ని గుర్తించిన నేతలు ఇప్పటికైనా నియమించకపోతే ఈ ఎన్నికల్లోనూ ఇబ్బందులు తప్పవన్న హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నిన్న అసెంబ్లీ లాబీల్లోనూ జనసేన ఎమ్మెల్యేలు ఈసారి ఖచ్చితంగా స్థానిక సంస్థ ల ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని, అసెంబ్లీ ఎన్నికలకు, ఈ ఎన్నికలకు పొత్తులో భాగంగా సీట్ల పంపిణీ అధికంగా ఉంటుంది. బూత్ స్థాయిలో బలోపేతం అయ్యే దిశగా జనసేన కసరత్తు షురూ చేసింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నాయకులు ఉన్నప్పటికీ.. కీలకమైన బూత్ లెవిల్ కార్యకర్తలు జనసేనకు కొరవడ్డారు. ఆది నుంచి కూడా క్షేత్రస్థాయిలో బూత్ కమిటీల ఏర్పాటు, కార్యకర్తల నియామకంపై పార్టీ ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. దీంతో క్షేత్రస్థాయిలో డెవలప్ అయ్యేందుకు పార్టీకి ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

**కనీసం నాలుగో వంతు కూడా...**

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ, టీడీపీ క్షేత్రస్థాయిలో స్ట్రాంగ్ గా ఉన్నాయి. బూత్ లెవెల్ కమిటీలు వాటికి 175 నియోజకవర్గాల్లో ఉన్నాయి. బూత్ లెవెల్ కమిటీలో టీడీపీ టాప్ పొజిషన్ లో ఉంది. దాదాపు 47, 500 వరకూ బూత్ లెవెల్ కమిటీలను టీడీపీ ఏర్పాటు చేసుకుంది. వైసీపీ దాదాపు 45,800 కమిటీలను ఏర్పాటు చేసుకుని అది కూడా బలంగా ఉంది. కానీ జనసేనకు రాష్ట్రం మొత్తం మీద ఏడు వేల కు మించి ఇప్పటి వరకూ బూత్ లెవెల్ కమిటీలు లేకపోవడం గమనార్హం. ఈ కమిటీలు కూడా జనసేన మొన్న గెలిచిన నియోజకవర్గాల్లోనే అధికంగా ఉన్నాయి. మిగిలిన నియోజకవర్గాల్లో మాత్రం అసలు జనసేనకు బూత్ లెవెల్ కమిటీలు లేకపోవడంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ముందుకు రావడం కష్టమేనని అంటున్నారు.

**ఎస్ఐఆర్ ప్రక్రియలోనూ...**

క్షేత్రస్థాయిలో బలోపేతం కాకపోతే ఎప్పటికీ ఇలాగే ఉండిపోతామని జనసేన నేతలు అంటున్నారు. కూటమి అధికారంలోకి వస్తే తాము ఉంటామని, లేకపోతే అది కూడా లేదని, ప్రభుత్వంలోనూ వారి పెత్తనం కిందే పనిచేయాల్సి వస్తుందన్న అభిప్రాయం జనసేన పార్టీ నేతల్లో వ్యక్తమవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకుస్థాయి కార్యకర్తల అవసరం చాలా ఉంటుంది. అలాగే ఎస్ఐఆర్ విషయంలోనూ జనసేన అసలు పట్టించుకోలేదు. తమకు మద్దతుగా ఉన్న ఓటర్లను కనీసం కాపాడుకునే ప్రయత్నం చేయడానికి కూడా బూత్ లెవెల్ కార్యకర్తలు లేకపోవడంతో జనసేన దానిపై దృష్టి పెట్టలేకపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ ముందుగా బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలని నేతలు కోరుతున్నారు. లేకుంటే వారు ఇచ్చినన్ని స్థానాల మేరకు సరిపెట్టుకోవాల్సి ఉందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.

# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం..

## బీసీ రిజర్వేషన్లు, ప్రత్యక్ష ఎన్నికలకు ఆమోదం!

- మొదటి పేజి తరువాయి

రిజర్వేషన్లు బీసీలకు వర్తింపజేయాలని కేబినెట్ తీర్మానించింది. అయితే, బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికపై సమావేశంలో లోతుగా చర్చ జరిగింది. కమిషన్ సిఫార్సులతో 34 శాతం రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరడం కష్టమని భావించిన మంత్రివర్గం, ప్రత్యామ్నాయ మార్గాలపై సమీక్షించి తుది నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు త్వరలో జారీ కానున్నాయి.

మరో కీలక నిర్ణయంగా, పట్టణ స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధిపతులను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానానికి కేబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా తీసుకున్న ఈ నిర్ణయానికి తాజా సమావేశంతో చట్టబద్ధత కల్పించారు. ఈ రెండు ప్రధాన అంశాలతో పాటు, దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పలు పాలనాపరమైన, అభివృద్ధి సంబంధిత నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

# బీసీ రిజర్వేషన్లపై కేసులు వేస్తే చరిత్రహీనులే

- మొదటి పేజి తరువాయి

రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. దీంతో పాటు, పట్టణాల్లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించామని, ఇది 'ఆయారాం గయారాం' రాజకీయాలకు తెరదించి, సుస్థిరమైన పాలనకు దోహదపడుతుందని వివరించారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రంలోని 28 జిల్లాలకు అనుగుణంగా 28 జిల్లా ప్రజాపరిషత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

**ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీలకు న్యాయం**

బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలుగుదేశం పార్టీకి ముందు, ఆ తర్వాత అని స్పష్టంగా చూడవచ్చని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తర్వాతే బీసీలకు రాజ్యాధికారం దక్కిందన్నారు. 1984లో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితోనే తాను 1995లో ముఖ్యమంత్రిగా యాక్ట్ ఆఫ్ 5 కింద బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించానని, 2013 వరకు జరిగిన అన్ని స్థానిక ఎన్నికల్లో ఇదే కోటాను అమలు చేశామని తెలిపారు. ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, దేవేందర్ గౌడ్ వంటి ఎందరో బీసీ నేతలు టీడీపీ ద్వారానే బలమైన నాయకులుగా ఎదిగారని ఉదహరిం చారు. ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అదే సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతోందని చెప్పారు.

**గత ప్రభుత్వ ద్రోహాన్ని ఎండగట్టిన సీఎం**

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం బీసీలకు తీరని ద్రోహం చేసిందని చంద్రబాబు తీవ్రంగా ఆరోపించారు. 2019లో జీవో 176 తెచ్చి నాటకాలు ఆడారని, సుప్రీంకోర్టులో సరిగ్గా వాదనలు వినిపించకుండా బీసీల హక్కులను కాలరాశారని విమర్శించారు. జీవోలు 559, 560 ద్వారా 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను 24.15 శాతానికి తగ్గించి, తద్వారా సుమారు 16,800 బీసీ నాయకత్వ స్థానాలు కోల్పోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "బీసీలకు ద్రోహం చేయటంలో వాళ్లు నెంబర్ వన్" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం బీసీ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని చంద్రబాబు ఆరోపించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, కూన రవికుమార్ వంటి వారిపై అక్రమ కేసులు బనాయించి వేధించారని గుర్తుచేశారు. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టడం, తోట చంద్రయ్య గొంతు కోయడం, కంచర్ల జాలయ్య, నందం సుబ్బయ్య హత్యల వంటి దారుణాలను ప్రస్తావిస్తూ.. వారు సిద్ధాంతాల కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, కనీసం కుర్చీలు కూడా వేయకుండా అవమానించారని దుయ్యబట్టారు.

**బీసీల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళిక**

తమ ప్రభుత్వం బీసీలకు కేవలం రిజర్వేషన్లు ఇవ్వడమే కాకుండా, వారి సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. "బీసీ అంటే వెనుకబడిన వారు కాదు, అవకాశం రాక వెనుకబడిన వారు" అని అభివర్ణించారు. రాష్ట్ర జనాభాలో 50.54 శాతంగా ఉన్న బీసీల విద్య, నైపుణ్యం, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని, వారి అద్భుతమైన నైపుణ్యాలకు టెక్నాలజీని జోడించి ప్రపంచానికి పరిచయం చేస్తామని హామీ ఇచ్చారు.

**ఎన్నికలు తక్షణావసరం**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికలు నిర్వహిస్తేనే 16వ ఆర్థిక సంఘం నుంచి గ్రామీణ ప్రాంతాలకు రూ.2300 కోట్లు, పట్టణ ప్రాంతాలకు రూ.1,562 కోట్ల గ్రాంట్లు వస్తాయని వివరించారు. ఇంతటి చారిత్రక సమావేశానికి వైసీపీ సభ్యులు హాజరు కాకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ చారిత్రక నిర్ణయానికి సభ ఆమోదం తెలపాలని కోరుతూ, స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు.

# పెట్టుబడుల్లో ఏపీ దూకుడు.. దేశంలోనే 2వ స్థానం

నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండో స్థానానికి చేరుకుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కేవలం 24 నెలల వ్యవధిలోనే రాష్ట్రం 9వ స్థానం నుంచి 2వ స్థానానికి ఎగబాకిందని ఆయన వెల్లడించారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, పారదర్శక పాలన, వ్యాపార నిర్వహణలో వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి అంశాలే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి" అని వివరించారు. రాష్ట్రం వేగంగా పారిశ్రామిక శక్తిగా ఎదుగుతుండటం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సానుకూల వాతావరణంతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను అందిస్తుండటంతో, ఇప్పుడు ప్రపంచం చూపు ఏపీ వైపు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

# ఉరి ద్వారానే మరణశిక్ష అమలు కొనసాగింపు

మరణశిక్ష పడిన ఖైదీలకు ఉరిశిక్ష వేసే పద్ధతిని రద్దు చేసి, దానికి ప్రత్యామ్నాయంగా తక్కువ బాధ కలిగించే పద్ధతులను (విషపు ఇంజెక్షన్, కాల్చిచంపడం వంటివి) అమలు చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. (జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని సెక్షన్ 354(5) జతీూజ / దీచీూ 393(5) ప్రకారం ఉరి తీయడం ద్వారా మరణశిక్ష విధించే పద్ధతి చెల్లుబాటు అవుతుందని, గతంలో 3-జడ్జిల బెంచ్ (దీనా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు) ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించడానికి పెద్ద బెంచ్‌కు పంపాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది.

అయితే, ఈ తీర్పు అంతిమం కాదని, భవిష్యత్తులో శాస్త్రీయ లేదా వైద్యపరమైన ఆధారాలు వచ్చి ప్రత్యామ్నాయ పద్ధతులు మెరుగైనవి అని రుజువైతే ఈ అంశాన్ని మళ్లీ రాజ్యాంగబద్ధంగా సమీక్షించవచ్చని కోర్టు స్పష్టం చేసింది. అలాగే, ఉరిశిక్ష కంటే తక్కువ వేదన కలిగించే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసే స్వేచ్ఛ కేంద్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు తెలిపింది.

# దేవాలయ ఉద్యోగాల్లో రాయలసీమకు అన్యాయం జరగలేదు

రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో అర్చకులు, వేద పండితుల నియామకాల్లో రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల భర్తీ చేసిన మొత్తం 344 పోస్టుల్లో ఏకంగా 172 పోస్టులను రాయలసీమ ప్రాంతంలోని ప్రధాన దేవాలయాల్లోనే నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. శాసనసభలో దేవాలయాల్లో పోస్టుల భర్తీకి సంబంధించి సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి వివరంగా సమాధానమిచ్చారు. ఈ ఉద్యోగాల నియామక ప్రక్రియలో ఎలాంటి జోనల్ విధానం అమల్లో లేదని స్పష్టం చేశారు. శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి, కాణిపాకం వంటి సీమలోని ప్రముఖ క్షేత్రాల్లో ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రాంతంతో సంబంధం లేకుండా కేవలం వేద, ఆగమ పరిజ్ఞానం, అర్హత, ప్రతిభకే ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి వివరించారు. ఎంపిక విధానం అత్యంత పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో ఇంటర్వ్యూలన్నింటినీ వీడియో రికార్డింగ్ చేయించామని పేర్కొన్నారు. రాయలసీమ జోన్-4 పరిధిలో ఇంకా ఖాళీగా ఉన్న 147 పోస్టులను కూడా త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా వర్ల రామయ్య, దళవాయి రమ

- మొదటి పేజి తరువాయి

చెందిన బీసీ మహిళా నేత దళవాయి రమాదేవిలను శాసనమండలికి నామినేట్ చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు సిఫార్సులతో కూడిన దస్త్రాన్ని ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న పండుల రవీంద్రబాబు, జాకియా ఖానమ్‌ల పదవీకాలం ముగియడంతో ఈ రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో అధికార టీడీపీ, పార్టీకి సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న ఇద్దరు నేతలకు అవకాశం కల్పించింది. దళిత వర్గానికి చెందిన వర్ల రామయ్య పార్టీలో కీలక నేతగా, గతంలో ఆర్టీసీ ఛైర్మన్‌గా పనిచేశారు. పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2009లో తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి ఆయన పోటీ చేశారు. మరోవైపు, అనంతపురం జిల్లాకు చెందిన దళవాయి రమాదేవి బీసీ (వడ్డెర) సామాజిక వర్గానికి చెందిన నాయకురాలు. రెండు దశాబ్దాలుగా ఆమె పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం అనంతపురం పార్లమెంట్ అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. ఆమె కుటుంబం మొదటి నుంచి టీడీపీకి అండగా నిలుస్తోంది. 2021లో అనంతపురం కార్పొరేటర్‌గా పోటీ చేసిన రమాదేవి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి విశేషంగా కృషి చేశారు. సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, పార్టీకి విధేయంగా ఉన్న సీనియర్ నేతకు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మహిళా నేతకు పదవులు ఇవ్వడం ద్వారా టీడీపీ అధిష్ఠానం స్పష్టమైన సందేశం పంపినట్టయింది. ప్రస్తుతం ఈ ఫైల్ గవర్నర్ పరిశీలనలో ఉండగా, ఆయన ఆమోదముద్ర వేయగానే వీరి నియామకం అధికారికంగా ఖరారు కానుంది.

# మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు.

రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

# వందేమాతరం అలా పాడటం నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి

- మొదటి పేజి తరువాయి

నెహ్రూ పాడినదే తామూ పాడామని స్పష్టం చేశారు. అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్యానించారు. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం ఆలాపనపై వివాదం మొదలైంది. ఖర్గే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత వందేమాతరం ఆలపించారు. అయితే పార్టీ నిర్ణయం ప్రకారం తొలి రెండు చరణాలతో ముగించాల్సిన గేయాన్ని పూర్తిగా ఆలపించారు. గాయకులు కొనసాగించడాన్ని సోనియా గాంధీ గమనించి వారిని ఆపేందుకు ప్రయత్నించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు అందింది. వందేమాతరం ఆలాపనను అడ్డుకునేందుకు ప్రయత్నించారంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదుదారు కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. గత 18 ఏళ్లుగా కాంగ్రెస్ పాడుతున్న వందేమాతరం గీతాన్నే తాజాగా కూడా ఆలపించామని చెప్పారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే గేయాన్ని ఆలపిం చిందని గుర్తుచేశారు. వందేమాతరం విషయంలో కాంగ్రెస్ ఎప్పుడో తీర్మానం చేసిందని ఖర్గే తెలిపారు. భవిష్యత్తులో మరో ప్రభుత్వం వస్తే, వారు ఏ నిర్ణయం తీసుకుంటే అది అందరూ పాటించాలా? అని ప్రశ్నించారు.

# సీఎం విజయ్ కార్యాలయం మార్పుపై దుమారం.. టెండర్లలో అవినీతి జరిగిందంటూ ప్రతిపక్షాల మండిపాటు

- మొదటి పేజి తరువాయి

రూ. 5.5 కోట్ల టెండర్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ బీజేపీ, డీఎంకేలు ధ్వజమెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై బీజేపీ నాయకుడు కేశవన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొత్త ఆఫీస్ పనులు ఇప్పటికే ప్రారంభమైన నెల తర్వాత, ఎలాంటి ఆన్‌లైన్ విధానం అనుసరించకుండా రూ. 5.5 కోట్ల టెండర్‌ను విడుదల చేశారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వచ్చి కేవలం 100 రోజులు కూడా కాకముందే పాలనలో పారదర్శకత లోపించిందని, నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు కేటాయించడంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మరోవైపు, డీఎంకే ఎమ్మెల్యే ఈవీ వేలు స్పందిస్తూ.. సీఎం తన కార్యాలయాన్ని మార్చుకోవడం ఆయన వ్యక్తిగత విషయమని, అయితే ప్రజాధనంతో ముడిపడి ఉన్న టెండర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న వార్తలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు.

అయితే, ఈ అవినీతి ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి కేవలం 100 చదరపు అడుగుల స్థలం కూడా లేదని, వారికి మెరుగైన పని వాతావరణం కల్పించేందుకే ఈ తాత్కాలిక మార్పు చేపట్టామని వివరించారు. ఈ పనులకు సంబంధించి టెండర్లలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ఆయన తేల్చిచెప్పారు.

# భోగాపురం వెళ్లాల్సిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- మొదటి పేజి తరువాయి

కలకలం రేపింది. ఇక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం వెళ్లాల్సిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానాశ్రయ అధికారులు అప్రమత్తమయ్యారు. విమానంలో బాంబు అమర్చినట్లు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందడంతో భద్రతా సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగారు. ఈ బెదిరింపు నేపథ్యంలో, విమానాశ్రయ భద్రతా బాధ్యతలు పర్యవేక్షిస్తున్న సీఐఎస్ఎఫ్ బలగాలు వెంటనే తనిఖీలు ప్రారంభించాయి. ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించి, విమానాన్ని క్షుణ్ణంగా సోదా చేశారు. విమానాశ్రయ ప్రాంగణంలోనూ భద్రతను కట్టుదిట్టం చేసి, విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మరోవైపు, ఈ బాంబు బెదిరింపు ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో నిఘా వర్గాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి

# మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి

- మొదటి పేజి తరువాయి

అవమానపరుస్తోందని నితిన్ నబిన్ విమర్శించారు. "పార్లమెంటులో ప్రతిపక్షాల తీరు, స్వాతంత్ర్య దినోత్సవం వేడుక ల సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను యావత్ దేశం గమనించింది. బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉంటారు, అయితే ప్రధానమంత్రి పట్ల ఉపయోగించిన పరుష పదజాలాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని 'పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడు' అని ఎద్దేవా చేస్తూ, ఆయన కేవలం ప్రజల దృష్టిని మళ్లించే అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత భారత్' ఆవిష్కారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని, దేశవ్యాప్తంగా రూ. 8 లక్షల కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నేటి యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్టార్టప్‌ల ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర పార్టీ ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## పుష్కర్ ఘాట్ వద్ద జూడోల ధర్నా, నిరసన -అత్యవసర సేవలు నిలిపివేత




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 18:**తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ జూడోలు మెడికల్ కాలేజీకి చెందిన పీజీ వైద్య విద్యార్థులు, రెసిడెంట్ డాక్టర్లు, ఇంటర్న్ సర్జన్లు పుష్కర్‌ఘాట్ వద్ద ధర్నా నిర్వహించి ,నిరసన వ్యక్తం చేశారు . తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ జూడోలు నినాదాలు చేశారు. జూడోల నిరసనతో ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర సేవలను నిలిపివేసారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ నరేంద్ర, డాక్టర్ షేక్ అమీర్ ఆధ్వర్యంలో జూడోలు ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా జూడోలు ప్రధానంగా రెండు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. ప్రభుత్వం మూడు శాతం స్టయిపెండ్ పెంపు ఇస్తామని ప్రకటించినప్పటికీ, తమకు 15 శాతం పెంపు ఇవ్వాలని, వయో పరిమితిని గతంలో ఉన్న విధంగానే కొనసాగించా లని డిమాండ్ చేశారు.

తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వైద్య విద్యార్థులు, రెసిడెంట్ డాక్టర్లకు న్యాయం చేయాలని జూడోలు కోరారు. డిమాండ్లు పరిష్కారించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు

## సౌత్ కోస్ట్ రైల్వే జి ఎం ను కలిసిన ఎంపీ పురంధేశ్వరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 18:**విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ ని మంగళవారం రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కలిసి కొవ్వూరు, గోదావరి, రాజమండ్రి, నిడదవోలు రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయాలని కోరారు.

కొవ్వూరు రైల్వే స్టేషన్లో సింహాద్రి ఎక్స్ప్రెస్, సర్కార్ ఎక్స్ప్రెస్, రాయగడ్డ ఎక్స్ప్రెస్ హాల్టింగ్స్ తోపాటు రాజమండ్రి - భీమవరం - నరసాపురం - రాజమండ్రి మధ్య క్రితం నడిచిన అన్ని రైళ్ల సేవలను పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ, కొవ్వూరు రైల్వే స్టేషన్ లో రైళ్ల నిలుపుదలను పునరుద్ధరణ చేయడానికి ఎంపీ పురందేశ్వరి కృషి చేస్తున్నారు. అన్ని రైళ్ల నిలుపుదల పునరుద్ధరణ ఒకేసారి చేయడం వీలు పడదని రైల్వే అధికారులు తెలిపారు. విడతల వారీగానైనా అన్ని రైళ్ల నిలుపుదలను పునరుద్ధరణ చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. 2019-24 ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం వలనే కొవ్వూరు రైల్వే స్టేషన్ లో రైళ్ల నిలుపుదలను కోల్పోయామన్నారు.

ప్రజా ఆకాంక్షలు తీర్చడం కోసమే తాము పని చేస్తున్నామని, కొవ్వూరు రైల్వే స్టేషన్ లో రైళ్ల నిలుపుదల తో పాటు కొత్త సేవలు సాధిస్తామని పిక్కి నాగేంద్ర అన్నారు.

# పోలవరం జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 18:** నూతన పోలవరం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో, సమష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధిపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాల్లో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు లబ్ధిదారులకు ఏ మేరకు అందుతున్నాయో నిరంతరం పరిశీలించాలని సూచించారు.అలాగే ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్‌కు అధికారులు, సిబ్బంది ఏ విధంగా స్పందించాలి, ప్రజల నుంచి వచ్చే సమాచారాన్ని ఎలా స్వీకరించాలనే అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.సమీక్షలో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయాల పంచాయతీ కార్యదర్శులతో పాటు, పలువురు అధికారులతో ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్లు రుక్మండయ్య, షేక్ అహ్మద్ షరీఫ్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్ర కుమార్, జిల్లా మలేరియా అధికారి భాస్కర్, డాక్టర్ నీలిమ, డీఎం సివిల్ సప్లై ఐ. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఈ. పి.ఎస్.95 పెన్షనర్స్ ధర్నాను జయప్రదం చేయండి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 18** ఆల్ పేన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సమావేశం శ్యామల సెంటర్ ఆఫీసులో మంగళవారం జరిగింది మోహన రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ ఈ పి ఎస్ 95 పెంషనర్స్ కు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని డిమాండ్ తో బుధవారం తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద జరిగే ధర్నా ని పెన్షనర్స్ హాజరు అయ్యి జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర బీజే పి ప్రభుత్వం గడిచిన 12 సంవత్సరాల నుండి ఉద్యోగులు, ఉపాధ్యా యులు, కార్మికులు,పెన్షనర్ల కు వ్యతిరేకంగా చట్టాలు చేస్తూ ఉన్న రాయితీలను ఊడగొట్టి ఇబ్బందుల పాలు చేస్తుందని అన్నారు. ఈ పి ఎస్ 95 పెన్షనర్స్ కు కనీస పెన్షన్ రూ.9 వేలు డి ఎ తో కలిపి చెల్లించాలన్న డిమాండ్ ను పట్టించుకోవడం లేదని హయ్యర్ పెన్షన్ అమలు చేయడం లో తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందని ఆరపించారు. దేశం లో కోట్లాది మంది పెన్షనర్స్ కు నష్టం కలిగించే పెన్షన్ రివెల్యూ యేషన్ బిల్ 2025 ను రద్దు చేయాలని పోస్టల్, బి ఎస్ ఎన్ ఎల్ ,బ్యాంకు ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పర్కరించాలని, ఎన్ పి ఎస్, సిపిఎస్, యుపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ సాధన కొరకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేసంలో అసోసియేషన్ అధ్యక్షులు సోమేశ్వర రావు, కార్యదర్శి సి హెచ్ మోహన రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.పూర్ణిమ రాజు, కోశాధికారి ప్రభాకర్ కే.ఎస్.వి. రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ డ్రగ్స్ అవగాహన ర్యాలీ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఆగస్టు18:**స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో నషా ముక్త్ భారత్ అభియాన్ డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థులు, ప్రజల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వ వైద్య కళాశాల, వైద్య విద్యార్థుల హాస్టళ్లలో నషా ముక్త్ భారత్ అభియాన్ జాతీయ ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని మానసిక వైద్య విభాగం ఆధ్వర్యంలో, కమ్యూనిటీ మెడిసిన్ పీడియాట్రిక్స్ విభాగాల సహకారంతో, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ , అదనపు వైద్య విద్యా సంచాలకులు డా. ఎం.ఎస్. రాజు నాయకత్వం వహించారు. మానసిక వైద్య విభాగాధిపతి డా. అన్నపూర్ణ మాదకద్రవ్యాల దుర్విని యోగం వల్ల కలిగే తీవ్రమైన శారీరక, మానసిక, సామాజిక విద్యాపరమైన దుష్పరిణామాలను వివరించారు. ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడంలో విద్యాసంస్థలకు ముఖ్య పాత్ర ఉందన్నారు. వైద్య విద్యార్థులు , సిబ్బంది నషా ముక్త్ భారత్




అభియాన్‌కు రాయబారులుగా మారి ఆరోగ్యకర, బాధ్యతాయుత మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. వి.వి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడానికి సమగ్ర సమాజ ఆధారిత విధానం అవసరమని తెలిపారు.

ప్రొఫెసర్ డా. బి. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, యువతలో మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికర పరిణామాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు.

పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. మోహన్ చంద్రన్ మాట్లాడుతూ, పిల్లలు కౌమారదశలో ఉన్నవారిలో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాల్సిన అవసరాన్ని వివరించారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డా. ఎ. రమేష్ బాబు మాదకద్రవ్యాల దుర్వినియోగంతో వైద్య-న్యాయపరమైన సామాజిక పరిణామాలను వివరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాలకు చట్టపరమైన పరిణామాలపై అవగాహన ముఖ్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన 'ఈగిల్' ప్రత్యేక విభాగాలు భాగస్వామ్యమయ్యాయి. 'డ్రగ్స్ వద్దు బ్రో' '1972' టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్లతో విద్యార్థులు అవగాహన కల్పించారు. నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ టీమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వి. సూర్య మోహన్ రావు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రించడంలో చట్ట సంస్థల పాత్రను వివరించారు. అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ క్రాంతిలాల్, కౌన్సిలర్ అభిశాలం, వైస్ ప్రిన్సిపాల్ డా. కే. వి. శివ ప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కూనవరం బస్టాండ్ లో ప్రయాణికుల అవస్థలు...

**-యు ఆకారంలో సిసి రోడ్డు- మధ్యలో వర్షపు నీరు నిల్వ**

**-గ్యాప్ లేకుండా సిసి తో పూర్తి చేయాలి**

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు17.** కూనవరం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణానికి 4 లక్షల 60 వేలతో సీసీ రోడ్డు నిర్మించారు.కానీ రోడ్డును పూర్తి స్థాయిలో వేయకుండా యు ఆకారంలో నిర్మించడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు.బస్టాండ్ ముందు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డుకు,ఆర్టీసీ వేసిన సీసీరోడ్డుకు మధ్యలో సుమారు 10 అడుగుల గ్యాప్ ఉంది.వర్షం పడిన ప్రతిసారి ఆ గ్యాప్ లో వర్షపు నీరు నిలిచిపోతోంది.దీంతో బస్సు ఎక్కేందుకు,దిగేందుకు వచ్చే ప్రయాణికులు బురదలో నడవాల్సి వస్తోంది.ఆర్టీసీ బస్సు ఎక్కడానికి వచ్చిన వృద్ధులు,చిన్నపిల్లలు, మహిళలు మరింత ఇబ్బందికి గురి కావలసిన పరిస్థితి.మధ్యలో మిగిలిపోయిన ఆ గ్యాప్ ను కూడా సీసీ రోడ్డుతో అనుసంధానం చేస్తే నీరు నిలవకుండా ఉంటుందని, తద్వారా ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందిలేకుండా ఉండదని స్థానికులు అంటున్నారు. సంబంధిత ఆర్టీసీ అధికారులు తక్షణం స్పందించి అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని



ఆర్టీసీ ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.




# గిరిజన యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

**జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 18:** పోలవరం జిల్లాలో చదువుకున్న యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో గిరిజన యువతకు వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.అమర రాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఏఆర్ఎస్‌డీసీ), పేటమిట్ట, చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్ఏపీఎస్) ద్వారా గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు స్టైపెండ్, వసతి, భోజన సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు.

**16 నుంచి 30 ఏళ్లలోపు వారికి అవకాశం**

ఈ శిక్షణకు 16 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన వారికి 24 నెలలు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులకు 18 నెలల పాటు శిక్షణ అందిస్తామన్నారు.శిక్షణ కాలంలో నెలకు రూ.13,192 నుంచి రూ.13,392 వరకు స్టైపెండ్ చెల్లించనున్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడంతో పాటు ఏఆర్ఎస్‌డీసీ క్యాంపస్‌లో హాస్టల్, భోజన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి



ధ్రువీకరణ పత్రాలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్‌లో మెరుగైన ఉపాధి అవకాశాలను పొందాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**దరఖాస్తులు ఐటీడీఏలో సమర్పించాలి**

ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు శిరీషను 6302131385, ఏఓ, ఐటీడీఏను 9573938533 నంబర్లలో సంప్రదించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

# ఆశ్రమ పాఠశాలల్లో గోబర్ధన్ బయోగ్యాస్ ప్లాంట్లు

- 15 రోజుల్లోగా అవసరాలను గుర్తించి నివేదికలు ఇవ్వాలి
- కలెక్టర్ దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 18:** పోలవరం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో గోబర్ధన్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారులు, సిబ్బందితో పారిశుధ్య కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో ఎక్కడెక్కడ గోబర్ధన్ బయోగ్యాస్ ప్లాంట్లు అవసరమో 15 రోజుల్లోగా గుర్తించి సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు సరఫరా చేసే తాగునీటి వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతోపాటు, శుభ్రపరిచిన వివరాలను ఫొటోలతో నివేదించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని, ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. సేకరించిన తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేరు చేసి వర్మీకంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. మండలాల వారీగా చెత్త సేకరణ, వేరు చేసే షెడ్లు, వాహనాల సంఖ్య, రోజువారీ వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ పదం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించాలని, వ్యర్థాల రహిత వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రీన్ షాప్ కార్యక్రమం ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే గ్రీన్ షాపుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అన్ని మండలాల్లోని స్వచ్ఛ రథాలను ప్రతిరోజూ గ్రామీణ ప్రాంతాల్లో సమర్థవంతంగా వినియోగించి పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. పంచాయతీల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, చెత్త సేకరణ వాహనాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆయా ప్రాంతాల్లో సంబంధిత శాఖల ద్వారా పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పారిశుధ్య కార్యక్రమాల అమలులో ఎలాంటి జాప్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి పన్నుల వసూళ్లు చేపట్టాలని, గ్రామాల్లో అవసరమైన బుష్ క్లియరెన్స్ పనులను పంచాయతీల ద్వారా నిర్వహించాలని సూచించారు. పంచాయతీల పరిధిలో వి.బి.జి. రాంజీ ద్వారా చేపట్టాల్సిన పనులను గుర్తించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీడీఓ వెంకట్ నారాయణ, ఎంపీడీవోలు ప్రసాద్, ఎస్. శ్రీనివాసరావు, లక్ష్మణరావు, వీర్రాజు, వి.వి. శ్రీనివాసరావు, పి. ఇమ్మానుయేలు, డిప్యూటీ ఎంపీడీవోలు హరిబాబు, నర్సింగరావు, జిల్లా పంచాయతీ కార్యాలయ అధికారులు బి. పృథ్వి, సీహెచ్. తమన్న దొర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ట్రాన్స్‌జెండర్ మాధవి

- పెనుగొండ ప్రశాంతి నిలయంలో నిరాశ్రయులు, వృద్ధులకు అన్నదానం.





**పెనుగొండ పెన్ పవర్ ఆగష్టు 18:** పుట్టినరోజు వేడుకలను ఆనందంగా జరుపుకోవడం అందరూ చేసేదే. కానీ తన పుట్టినరోజు ఆనందాన్ని నలుగురితో పంచుకుంటూ, ఆప్యాయతకు దూరంగా జీవిస్తున్న వృద్ధుల ఆకలి తీర్చడం ద్వారా ట్రాన్స్‌జెండర్ మాధవి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

పెనుగొండలోని ప్రశాంతి నిలయంలో అనాథలు, నిరాశ్రయులు, వృద్ధుల మధ్య తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన మాధవి, వారికి స్వయంగా అన్నదానం చేసి ఆప్యాయతను పంచుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ఖర్చు చేసే మొత్తాన్ని పేదలు, అనాథలు, వృద్ధుల కోసం వినియోగిస్తూ వారి కడుపు నింపారు.

"మన ఆనందం మనకే పరిమితం కాకుండా, ఆకలితో ఉన్నవారి కడుపు నింపినప్పుడే ఆ ఆనందానికి నిజమైన అర్థం ఉంటుంది" అనే సందేశాన్ని తన సేవా కార్యక్రమం ద్వారా మాధవి చాటిచెప్పింది. ఆప్యాయతకు, ఆదరణకు దూరమైన వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడమే కాకుండా, వారికి భోజనం అందించి వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించిన మాధవి సేవాభావాన్ని పలువురు అభినందించారు. నా

పుట్టినరోజును ప్రశాంతి నిలయంలో జరుపుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈలానే అందరూ పెనుగొండ ప్రశాంతి నిలయంలో వేడుకలు చేసుకోని ఈ ప్రశాంతి వృద్ధుల ఆశ్రమానికి అండగా నిలవాలని కోరారు..

## స్థానిక ఎన్నికలకు జనసేన శ్రేణులు సిద్ధం కావాలి



- రంపచోడవరం నియోజకవర్గంలో బలమైన స్థానాల్లో పోటీకి కార్యాచరణ
- రాష్ట్ర సాంస్కృతిక సృజనాత్మక కమిటీ చైర్మన్ వంపూరి గంగులయ్య

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 18:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని రాష్ట్ర సాంస్కృతిక సృజనాత్మక కమిటీ చైర్మన్ వంపూరి గంగులయ్య పిలుపునిచ్చారు. కూటమి తరఫున రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఆయన స్థానిక నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేయాలని గంగులయ్య అన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసి జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీకి బలమైన స్థానాలను గుర్తించి, కూటమి తరఫున అక్కడ పోటీ చేసే విధంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు ఇప్పటి నుంచే ప్రజల్లో ఉంటూ గ్రామస్థాయిలో తమ పరిచయాలను పెంచుకోవాలని సూచించారు. త్వరలో జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రంపచోడవరం నియోజకవర్గంలో పర్యటించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు గంగులయ్య తెలిపారు. పార్టీ బలోపేతం కోసం రానున్న రోజుల్లో రంపచోడవరం, చింతూరు డివిజన్లలో విస్తృతంగా పర్యటిస్తానని చెప్పారు.

స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సమిష్టి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డతీగల వారపు సంతలో సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం...




**అడ్డతీగల, పెన్ పవర్,ఆగష్టు 18,** మంగళవారం అడ్డతీగల వారపు సంత కావడంతో ప్రజలకు పలు ముఖ్యమైన అంశాలపై అడ్డతీగల సీఐ ఎం .గజేంద్ర కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నియంత్రణ, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు సేవిస్తే వచ్చే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, ఆన్‌లైన్ ఆఫర్ల ద్వారా ప్రజలను మోసం చేసే అవకాశముందని, ఎవరితోనూ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు పంచుకోవద్దని సూచించారు. మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులను ఆశ్రయించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు నేరాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ గజేంద్ర కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పెనుగొండ లో శాంతి ర్యాలీ నిర్వహించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ.

- శాంతిర్యాలీ ను ప్రారంభించిన ఎస్,వి,కె,పి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.ఆర్.సూర్యనారాయణ.




**పెనుగొండ పెన్ పవర్ ఆగష్టు 18:** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో జిల్లా మానవత కమిటీ ఆదేశానుసారం మానవత స్వచ్ఛంద సేవాసంస్థ పెనుగొండ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీలో పెనుగొండ ఎా.ఎ.ఖ్రా జూనియర్ కళాశాల నుండి ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శాంతి ర్యాలి ను వేంద్రవారివీది,జవ్వాది వారివీదిమీదుగా గాంధీబొమ్మ సెంటరుకు చేరుకొని మానవహారంగా ఏర్పడిన తరుణంలో మానవత అధ్యక్షులు షేక్ మస్తాన్ పాటుగా పలువురు వ్యక్తలు మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని రూపుమాపాలని,పర్యావరణ పరిరక్షణలో బాగంగా ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా మొక్కలు నాటలి. ఆపదలో ఉన్న అభాగ్యులను ఆదుకోవాలి,మానవ సేవయే మాధవ సేవ అని,ధర్మాన్ని పరిరక్షించిన నాడు ఆది మనల్ని రక్షిస్తుందని,మానవాళి మొత్తంగా ప్రపంచశాంతి వైపు పయనించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మానవత పెనుగొండశాఖ స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు ఎస్, వి, కె,పి, పితాని వెంకన్న జూనియర్ కళాశాల అధ్యాపక సిబ్బంది , విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## నిర్మాణాల నాణ్యతలో రాజీ పడొద్దు



- కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఆగస్టు 18:** నగరంలో చేపడుతున్న నిర్మాణ పనుల్లో రాజీపడకుండా అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ, అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. వీఎల్ పురం గురుక్షేత్రం వద్ద రూ. 52 లక్షలతో నిర్మించిన రహదారితో పాటు సాయి దీపిక నగర్లో రూ. 19 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్డును పరిశీలించారు. పనుల నాణ్యతను స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యవేక్షణ చేసే ఇంజనీర్లు పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. అనంతరం 9వ వార్డు కాంచన నగర్లో రూ. 47 లక్షల నిధులతో నూతన రహదారి, డ్రెయిన్ నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలను పరిశీలించి ఆమోదించారు. రహదారి పనుల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు నగరపాలక సంస్థ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పర్యటనలో ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డీఈ లోవరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



- కొంతమురులో పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 18:** రూరల్ పరిధిలోని కొంతమూరు గ్రామం లో చింత చెట్టు సెంటర్ వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప ప్రజా నాయకుడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయ వికమన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు. మహనీయుల చరిత్రను, వారి సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ విజేతలో నేతాజీ వర్ధంతి



**తాళ్లపూడి, పెన్ పవర్, ఆగష్టు 18:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటం లో తనదైన ముద్రను వేశారని, అజాద్ హింద్ ఫౌజ్ స్థాపించడం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించరాని అయన త్యాగం మరువరానిదని శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ తెలిపారు. మంగళవారం నేతాజీ వర్ధంతి పురస్కరించుకొని అయన చిత్ర పటానికి విద్యార్థులు పూల మాలలు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసిపడే కెరటం లా బోస్ నిలిచారని విద్యార్థులకు తెలుపుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర గ్రంధాలను పరిచయం చేశారు. కార్యక్రమం లో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిలాల్ మసీదుకు పొజిషన్ సర్టిఫికెట్

* మసీదు నిర్మాణానికి భవాని చారిటబుల్ ట్రస్ట్ రూ.లక్ష విరాళం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 18:**పరస్పర సహకారంతో నగరం మత సామరస్యానికి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజేంద్రనగర్‌లోని బిలాల్ మసీదు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముస్లిం పెద్దలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మసీదు నిర్మాణానికి తన భవాని చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.1,00,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మసీదుకు 52 ఏళ్లుగా లేని పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించా మన్నారు. బిలాల్ మసీదుకు సంబంధించిన ఇన్ని సంవత్సరాలుగా పొజిషన్ సర్టిఫికెట్ లేకపోవడం బాధాకర మన్నారు. కూటమి నాయకులు, వార్డు ఇన్‌చార్జి నక్కా చిట్టిబాబు కృషితో 52 ఏళ్ల తర్వాత బిలాల్ మసీదుకు పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించగ లిగామని చెప్పారు. ఇటీవల మార్కండేయ స్వామి ఆలయంలో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ ప్రస్తావిస్తూ అబ్దుల్లా భాగస్వాములు కావడం నగరంలోని మత సామరస్యానికి నిదర్శనమన్నారు. తాడితోట మసీదుకు సంబంధించి రఫీక్ రాజా భవాని చారిటబుల్ ట్రస్ట్ నిధులతో రూ.5 లక్షలు వెచ్చించి మసీదు షెడ్డు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. వాటర్‌లైన్ మసీదులో రూ.10 లక్షలతో షెడ్డు ఏర్పాటు చేయించి నట్లు తెలిపారు. 2వ డివిజన్ నారాయణపురం మసీదులో నమాజ్ చేసుకునే వారికి ఇబ్బందులు ఉన్న రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ బాషా తదితరులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.15 లక్షలతో మసీదు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు.1వ డివిజన్ బత్తినగర్ మసీదుకు షెడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నెహ్రూ నగర్ ఈద్గా వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

# ఆ స్థలం మున్సిపాలిటీ కన్వర్జేన్సీ స్థలం

* ఆ స్థలానికి జరిమానా ఫీజు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకుంటాం
* స్థలం కబ్జాపై ఆర్య వైశ్య నేతలు వివరణ
* రాజకీయలు చేస్తున్న మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 18:** సుమారు 70 సంవత్సరాల నుంచి ఉన్న వైఎంవి ఏ హాల్ పక్కన స్థలం మున్సిపల్ కార్పొరేషన్ కన్వర్జెన్సీ స్థలమని, ఆ స్థలంలో గతంలో నాలుగు కుటుంబాలు జీవనం సాగించేవని ఆర్యవైశ్య సంఘం సీనియర్ నేతలు అంగీకరించారు. ఇటీవల వైఎంవిఏ హాలు పక్కన స్థలం కబ్జా, లిఫ్ట్ ఏర్పాటు లో వస్తున్న వార్తలపై వారు వివరణ ఇచ్చారు. మంగళవారం లాలాచెరువు వద్ద వైశ్య హాస్టల్‌లో మీడియా సమావేశంలో ఆర్య వైశ్య నేతలు కోట్ల కనకేశ్వరరావు, మద్దుల మురళీకృష్ణ, పందిరి వీరభద్రస్వామి, ఇన్నమూరి శ్రీరామ చంద్రమూర్తి, ఇన్నమూరి దీపు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పందిరి వీరభద్ర స్వామి మాట్లాడుతూ, ఆ కుటుంబాల్లో కొందరు కొంతకాలం పాటు వ్యాయామ కళాశాల నిర్వహించుకునే వారని,

ఆ తరువాత 15 ఏళ్ళ పాటు ఖాళీగా ఉందన్నారు. వై ఎం వి ఎ హాలు లో కార్యక్రమాలు పెరగడంతో వృద్ధులు, మహిళలు సౌకర్యార్థం లిఫ్ట్ అవసరం ఏర్పడిందన్నారు. దాంతో హాలు పక్కనే ఎంతో కాలంగా ఖాళీగా ఉన్న 40 చదరపు అడుగుల స్థలం అవసరమని అవసరమని సిటీ ఎమ్మెల్యే శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. దాంతో ఎమ్మెల్యే గతంలో ఆ స్థలంలో ఉన్న కందకం శ్రీను కుటుంబానికి సుమారు రూ.11 లక్షలు గుడ్ విల్ కింద చెల్లించి లిఫ్ట్ నిర్మాణం చేపట్టామ న్నారు. ఈ స్థలం పై మున్సిపల్ కార్పొరేషనే తేల్చాల్సి ఉందన్నారు. అవసరమైతే కార్పొరేషన్ కన్వర్జేన్సీ స్థలం కాబట్టి చట్ట ప్రకారం జరిమానా ఫీజు చెల్లించి ఆ స్థలాన్ని రెగ్యులరైజ్ చేసుకుంటామని ఆయన చెప్పారు. మద్దుల మురళీకృష్ణ, యిన్నమూరి దీపులు మాట్లాడుతూ,

రాజకీయాలకు అతీతంగా ఆర్య వైశ్య సంఘాలు సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తు న్నాయని, వాటిపై రాజకీయలు చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తమ సంఘీయులు అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్నారని, సంఘాలకు వచ్చేసరికి సంఘటితంగా ఉంటామన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ కొంతమంది వెనక ఉండి స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. వైశ్యులను, వైశ్య సంఘాలను లక్ష్యంగా చేసి దాడి చేయడం తగద న్నారు. కోట్ల కనకేశ్వ రరావు మాట్లాడుతూ రాజకీయ జోక్యం వల్ల సంఘాలకు ఇబ్బందులు ఎదురవుతా యని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దుల మురళీకృష్ణ మాట్లాడుతూ, వైఎంవిఏ హాలు పక్కన చిన్న స్థలంలో వ్యాయామ కళాశాల ఉన్నప్పటికీ గత 15 ఏళ్లుగా కార్యకలాపాలు జరగడం లేదన్నారు.

వైఎంవిఏ హాలుకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని భావించి, ఖాళీ స్థలానికి కొంత పరిహారం కూడా ఇచ్చామని తెలిపారు. లిఫ్ట్ నిర్మాణానికి ప్రభుత్వ నిధులు తీసుకోలేదని వెల్ల డించారు. ఈ స్థలం పై వర్గాలుగా విడిపోవడంతో వివాదం నెలకొని, రాజకీయ నాయకుల జోక్యం వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. ఇన్నమూరి దీపు మాట్లాడుతూ వైశ్య సంస్థలు, వైశ్యులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. తెలిపారు. కొంతకాలంగా వివాదం కొనసాగుతోందని, అయితే తాము ఆక్రమణ లకు పాల్పడలేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పెంటపాటి సుభాష్, కక్కిరాల బుచ్చిరాజు, పులవర్తి లక్ష్మణస్వామి, మైలవరపు నాగేంద్ర ప్రసాద్, ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై అవగాహన కార్యక్రమం...



**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు 18 ;**అడ్డతీగల స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి. మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వివిధ వైద్య సేవలు, అత్యవసర చికిత్స, రిఫరల్ సౌకర్యాలపై ప్రజలకు డాక్టర్ మహేష్ రెడ్డి వివరించారు.

ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పి. మహేష్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా చిన్నారులకు సంబంధించిన వివిధ అనారోగ్య సమస్యలకు పీడియాట్రిక్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, పీడియాట్రిషియన్ డాక్టర్ హర్ష తెలిపారు. తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని డాక్టర్ హర్ష సూచించారు. మహిళల ఆరోగ్య సమస్యలతో పాటు గర్భిణులకు అవసరమైన ప్రసూతి వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని డాక్టర్ అనూష తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటూ రోగులకు సేవలందిస్తున్నారని కౌన్సిలర్ నారే. వాసు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా మెరుగైన వైద్యం అవసరమైన సందర్భాల్లో రోగులను రంపచోడవరం, కాకినాడ, రాజమహేంద్రవరం తదితర ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయని వైద్య సిబ్బంది తెలిపారు. దీంతో స్థానికంగానే ప్రాథమిక వైద్యం పొందడంతో పాటు అవసరమైనప్పుడు ఉన్నత వైద్య సేవలకు రోగులను తరలించే అవకాశం ఉందన్నారు.

ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వైద్యులు సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు కాచి చల్లార్చిన సురక్షిత తాగునీటిని మాత్రమే వినియోగించాలని, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకుని, దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజి క ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఆధ్యాత్మికతోనే మానవత విలువలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 18;** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకుంటే సమాజంలో ప్రశాంతత, సోదరభావం, మానవతా విలువలు మరింత పెంపొందుతాయని జనసేన జిల్లా కార్యదర్శి, ద్వారకాతిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు గడ్డమణుగు రవికుమార్ అన్నారు.

మంగళవారం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహించిన సుదర్శన నృసింహ, ధన్వంతరి, గరుడ, ఆంజనేయ, సుబ్రహ్మణ్య హోమాల్లో రవికుమార్ గీత దంపతులు పాల్గొన్నారు. అనంతరం మూలవిరాట్ స్వామివారికి విశేష పంచామృత అభిషేకం, పంచహారతులు, నీరాజనం, మంత్రపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి మాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి మహర్దశ పట్టుకుందని అన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఘాట్ రహదారి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. భవిష్యత్‌లో ఈ క్షేత్రం మరింత అభివృద్ధి చెంది ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 10 కిలోల గంజాయి స్వాధీనం

## కర్ణాటకకు చెందిన ఇద్దరు అరెస్ట్. రిమాండ్‌కు తరలింపు



**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 18:** చింతూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను చింతూరు పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన ఆగస్టు 17న మధ్యాహ్నం 3 గంటల సమయంలో చోటుచేసుకుంది. గంజాయి అక్రమ రవాణా జరుగుతోందన్న పక్కా సమాచారంతో చింతూరు ఎస్ఐ ఎం. సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటకకు చెందిన హరీష్, శేఖర్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10 కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఏపీఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సుబ్రహ్మణ్యం, వీఆర్వో, వీఆర్ఏలతో పాటు చింతూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కేసుపై ఇన్‌చార్జి సీఐ కృష్ణ దర్యాప్తు చేపట్టి, నిందితులను మంగళవారం రిమాండ్‌కు తరలించారు. గంజాయి అక్రమ రవాణా చేయడం, గంజాయిని కలిగి ఉండడం, సేవించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# 18 ఏళ్లు నిండిన యువతకు ఓటరు నమోదుపై ప్రత్యేక డ్రైవ్



జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 18:** పోలవరం జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 399 పోలింగ్ కేంద్రాలకు పూర్తిస్థాయిలో బీఎల్ఓలను నియమించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం-6 నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు.2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం విచారణ చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 35 వేల మంది గైర్హాజరు, మృతి చెందిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలు ఉన్నాయని, వీటిపై ఒకటికి రెండుసార్లు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హత లేని పేర్లను తొలగిస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 21 వేల మృతి కేసులు ఉన్నట్లు వెల్లడించారు.ఓటరు జాబితాలో మ్యాపింగ్ కాని వారు 8,514 మంది ఉన్నారని, 16,182 మంది ఓటర్లకు నోటీసులు జనరేట్ చేయగా, 15,537 మందికి నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మరో 645 నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.జిల్లాలో ప్రస్తుతం 186 గ్రామ పంచాయతీలు ఉండగా, మరో 42 కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి కొత్త కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీలు లిఖితపూర్వకంగా సూచనలు అందిస్తే ఎన్నికల సంఘానికి నివేదిక పంపుతామని చెప్పారు. మూడు కిలోమీటర్లకు మించి దూరం ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లాలో పీవీటీజీల సంఖ్య, వారిలో ఎంతమంది ఓటరు జాబితాలో నమోదై ఉన్నారనే వివరాలతో ప్రత్యేక నివేదికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారి అర్హతలను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన 11 రకాల ఆధారాలను పరిశీలించిన అనంతరం ఓటరు జాబితాలో చేర్పు లేదా తొలగింపు చేపడతామని చెప్పారు.అక్టోబర్ చివరి నాటికి ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో సరిచేసేందుకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఓటర్లు స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాపై సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పెంటపాటి అనంత మోహన్, పి. శ్రీనివాసరావు (పీఆర్పీ శ్రీను), కె. బాలకృష్ణ, కిరణ్, ఎన్నికల సెక్షన్ అధికారి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.


# ఎంఈఓ బాలామణికి అభినందనలు తెలిపిన ప్రవేట్ స్కూల్ యాజమాన్య సభ్యులు



**తాళ్లపూడి, పెన్ పవర్, ఆగస్టు 18:**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న మండల విద్యాశాఖాధికారిణి బాలామణిని తాళ్లపూడి మండల ప్రవేట్ స్కూల్ యాజమాన్య సభ్యులు శాలువా, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్బంగా ఎంఈఓ బాలామణి మాట్లాడుతూ అవార్డు రావడంలో మీ సహకారం కూడా ఉంది అంటూ ధన్యవాదములు తెలిపారు. విద్యా శాఖ అధికారుల అడిగిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా పంపడంలో అందరి సహకారం ఉందని, దాని ద్వారా తాను ఈ అవార్డు అందుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మాంటిస్సోరి స్కూల్ కరెస్పాండంట్ వి.వి.అనీష్, శ్రీ రవీంద్ర భారతి విద్యాలయ కరెస్పాండెంట్ ఎన్.సత్యనారాయణ, సెయింట్ లూక్స్ స్కూల్ కరెస్పాండెంట్ సుబ్రహ్మణ్యం, సాయి తేజ స్కూల్ కరెస్పాండెంట్ సుబ్బారావు, శ్రీ విజేత స్కూల్ నుండి డా.జె.వి.ఎం.ప్రమోద్ కుమార్, రేడియంట్ స్కూల్ నుండి శ్రీను, అక్షర సిద్ధి నుండి డేవిడ్ రాజు పాల్గొన్నారు.

# మేము కోరుకున్నచోట పునరావాసం కల్పించండి. -వడ్డిగూడెంయువకులు గ్రామస్థులుమహిళలు

-జలసమాధిమాకు దిక్కుఅంటున్నగ్రామస్థులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.18**

పోలవరంప్రాజెక్టుకారణంగాసర్వంకోల్పోతున్నవడ్డి గూడెంగ్రామస్థులు,శివాలయంవద్దమంగళవారం సమావేశంఏర్పాటుచేసుకోవడంజరిగింది. ఈసమా వేశంలోగ్రామస్థులుమాట్లాడుతూ కొత్తపల్లిలో పున రావాసంగృహాలస్థలాలుమాకువద్దు,వడ్డిగూడెంగ్రామ స్థులందరూఒకేచోటఉండేవిదంగాఇంటిస్థలాలు ఇవ్వా లని,పేర్కొన్నారు.కొత్తపల్లివెళ్లడంతమజీవితాలను అతోగతిపా లుచేస్తుందని,మాబంధువర్గాలుచుట్టు పక్కలగ్రామ ప్రజలుమాకుతెలిసిన,మాకుటుంబాల తోపరిచయా లుఅనుబంధాలుబంధాలతోఉన్ననిర్వా సితులందరూతాడువాయి,కొయ్యలగూడెం,పరిసర ప్రాంతాల్లోగృహాలకేటాయింపులుచేయగామమ్మల్ని కొత్తపల్లిపంపించిమమ్మల్నిఒంటరివారిని,చేయవద్ద నికొత్తపల్లివెళ్లడంతమకుఇష్టంలేదని,పోలవరంప్రా జెక్టునీటిలోజలసమాధిఅవుతామని,కొత్తపల్లిమా త్రంవెళ్లమని,వడ్డిగూడెంగ్రామస్తులు ముక్తకంఠంతో ఆరోపించారు.గతంలో కొందరు తెలి సితెలియకచే సినపొరపాటుకు,మొత్తం గ్రామాన్నిబలి పెట్టవద్దని, మాయందుదయవుంచి మమ్మల్ని మేము కోరుకున్న చోటపునరావాసంకల్పించాలని,లేనిపక్షంలో తాము ఇక్కడే జలసమాధిఅవుతామని,ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్.అండ్.ఆర్.ఇళ్లపరిహారం,పూర్తిస్థాయిలో గ్రామస్తులుఅందరికీఅందినతర్వాతేమమ్మల్నిఇక్కడి నుంచి తరలించాలని,అక్కడికి వెళ్ళినతర్వాత ఇస్తాం మీరు వెళ్లిపోండి.అనిమిగిలినవారినిఅన్యాయంచేయ వద్దని,వడ్డిగూడెంగ్రామంలో15గృహాలకుపరిహారం రాలే దని,ఆర్.అండ్.ఆర్.రానివారుసుమారు60నుంచి70 మందివరకుఉన్నారని,వీరందరికీన్యాయంజరిగినతర్వా తేగ్రామాన్నిఖాళీచేస్తామని,వివరించారు.ఇకనైనా పోల వరంప్రాజెక్టుసంబంధిత,ఉన్నతాధికారులుమా బాధలు అర్థంచేసుకొని,మేముకోరుకున్నచోటగృహాలకుస్థలాలు ఇచ్చి,అన్నివిదలుగామమ్మల్నిఆదుకోవాలని,కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, మాజీ సొసైటీ చైర్మన్,ముత్యాల చంద్రశేఖర్,వడ్డిగూడెం గ్రామస్తులు,స్త్రీలు,యువకులుపిల్లలు,తదితరులు పాల్గొ న్నారు.

## గ్యాస్ పాత విధానాన్ని కొనసాగించాలి అర్థనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపిన వరసాల ప్రసాద్





**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 18:**-గ్యాస్ బుకింగ్ పాత విధానాన్ని కొనసాగించాలి కోరుతూ దళిత నాయకుడు వరసాల ప్రసాద్ అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు.మధ్యతరగతి కుటుంబాలపై వంటగ్యాస్ భారం పెరుగుతోందని 45 రోజులకే గ్యాస్ బుకింగ్ సదుపాయం కల్పించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దళిత నాయకుడు వరసాల ప్రసాద్ ఆరోపించారు. మంగళ వారం గోకవరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయన స్థానికులతో కలిసి అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు అనంతరం సంబంధిత వినతి పత్రాన్ని తాసిల్దార్ పినిశెట్టి రామకృష్ణకు అందజేశారు.

ఈ సందర్భంగా వరసాల ప్రసాద్ మీడియా తో మాట్లాడుతూ గతంలో 30 రోజులకు ఒకసారి వంట గ్యాస్ బుకింగ్ చేసుకునే విధానం ఉండేదని, ప్రస్తుతం 45 రోజుల తర్వాతే బుకింగ్ చేసుకునేలా నిబంధనలు తీసుకురావడం సరైన విధానం కాదన్నారు.సాధారణం గా ఒక గ్యాస్ సిలిండర్ 30 రోజుల్లోనే పూర్తవుతుందని అలాంటప్పుడు 45 రోజుల వరకు వేచి ఉండాల్సడం వల్ల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.పుల్లలు,బొగ్గులు వంటివి అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. చిన్న దుకాణాలు, టీ కొట్లు, చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న వారికి కమర్షియల్ గ్యాస్ ధరలు పెరగడం భారంగా మారిందన్నారు. దీంతో వంటగ్యాస్ ఉపయోగం పెరిగిందని తద్వారా కుటుంబాలకు వంటగ్యాస్ అందుబాటులో లేకుండా పోతుందని అన్నారు ప్రైవేట్ పరంగా గ్యాస్ ను అదనపు ధరకు విక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు

కమర్షియల్ గ్యాస్ ధర పెరగడంతో పలువురు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు కమర్షియల్ ధరను తగ్గించి చిరు వ్యాపారులను ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు గ్యాస్ బుకింగ్ విధానంలో ఏమైనా అవకతవకలు ఉంటే వాటిని ప్రభుత్వం పరిశీలించి, సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 30 రోజులకే వంటగ్యాస్ బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించాలని గతంలో ఉన్న విధానాన్ని యధావిధిగా కొనసాగించాలని వరసాల ప్రసాద్ ప్రజలు తరపున విజ్ఞప్తి చేశారు.

## పిడతమామిడి పాఠశాలకు పూర్వ విద్యార్థి కుటుంబం సేవా చేయూత



**గంగవరం, పెన్ పవర్ ఆగష్టు 18:** తాము చదువుకున్న పాఠశాలపై ఉన్న అభిమానంతో పూర్వ విద్యార్థి కుటుంబం విద్యార్థులకు స్వచ్ఛందంగా సహాయం అందించి ఆదర్శంగా నిలిచింది. పిడతమామిడి ఎంపీపీఎస్ పాఠశాలలో పూర్వ విద్యార్థి జయబాబు కుటుంబ సభ్యులు విద్యార్థులకు నోట్‌బుక్స్, వాటర్ బాటిల్స్, పెన్నులు, ఎరేజర్లు, పెన్సిళ్లను అందజేశారు.జయబాబు కుమార్తెలు ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలపై ఉన్న మమకారంతో గత ఏడాది పాఠశాలకు పెయింటింగ్స్ వేయించి తమ వంతు సహకారం అందించారు. ఈ ఏడాది కూడా కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాలకు వచ్చి విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ సామగ్రిని అందించారు.విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమైన కుటుంబ సభ్యులు వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి పాఠశాల అనుభవాలను విద్యార్థులతో పంచుకుని, విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, ప్రస్తుత విద్యార్థుల అవసరాలకు స్పందిస్తూ ముందుకు రావడం అభినందనీయమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. జయబాబు కుటుంబం అందించిన సహాయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 మల్లేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్ట అరుణ్





**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 18:**-వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోకవరం గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్ట అరుణ్ సూచించారు. మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో పంచాయతీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుధ్య అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.వర్షాకాలంలో డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామంలో ఇప్పటికే ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు సంబంధిత శాఖల సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను పరిశీలించడంతో పాటు ప్రజలకు సీజన్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. దోమల నివారణ చర్యలను చేపట్టడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు ప్రజలు ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని పిట్ట అరుణ్ కోరారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల తెలుగు రైతు అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి ప్రణవ్ హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం మంగాదేవి, ఎంఎల్ హెచ్పి మౌనిక, ఆశాలు తులసి విజయలక్ష్మి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు18**


సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రజలకు స్ఫూర్తిదాయకమని రాజ్యాధికార దిశగా ఐక్యంగా ఉండాలని వైఎస్ఆర్సిపి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక కొంతమూరు లో సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ యామన నారాయణ గౌడ్ అధ్యక్షత వహించిన ఈ సభలో మాజీ ఎంపీ మార్గాని భరత్, ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ కు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..?సామాన్యుడి నుంచి పాలకుడిగా ఎదిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వీరోచిత జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. జనగామ జిల్లా లింగంపల్లి వద్ద సాధారణ గౌడ కుటుంబంలో జన్మించి, స్వశక్తితో సైన్యాన్ని నిర్మించుకుని ఓరుగల్లు (వరంగల్) సామ్రాజ్యానికి రాజైన ఘనుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు.

షాపూర్ (ఖిలాషాపూర్), తాటికొండ, కొలనుపాక, భువనగిరి వంటి అనేక ప్రాంతాలలో బలమైన కోటలను నిర్మించి తన సైనిక పాటవాన్ని చాటారన్నారు.

“బహుజన రాజ్య స్థాపకుడు, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అమర్ రహే! అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంగీయులు పాల్గొన్నారు.

## ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ అనంతరమే భవనాలు



**కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఆగస్టు 18:**భవన నిర్మాణాలు పూర్తయిన తర్వాత ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన తర్వాతే ఆయా భవనాలను యజమానులు వినియోగించాలని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. మంగళవారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు. గోరక్షణపేటలో ఆక్యునెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన కొలతలను తనిఖీ చేశారు. అర్బన్ పరిధిలో నిర్మిస్తున్న భవనాలు వాటి అనుమతి పొందిన ప్లాన్లకు అనుగుణంగా కడితేనే నివాసయోగ్య ధృవీకరణ పత్రం జారీ చేస్తామని కమిషనర్ తెలిపారు. భవన నిర్మాణ సమయంలోనే ర్యాంపులు ప్రహరీ లోపలే ఉండేలా చూడాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు తగిన డ్రైనేజి సిస్టం, గ్రీనరీ ఏర్పాటు చేసుకోవా లన్నారు. భవనం పూర్తయ్యేంత వరకు నిర్మాణం జరిగే చోట బిల్డింగ్ ప్లాన్‌ను తప్పని సరిగా ప్రదర్శించా లని తెలియజేశారు. ఆయన వెంట ఏసీపీ కొండలరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థినుల భద్రతకు మహిళా రక్షక్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 18:**

విద్యార్థినుల భద్రత, మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. విద్యార్థినులకు ఎదురయ్యే సమస్యలను భయపడ కుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, స్మార్ట్‌ఫోన్‌ను అనవసర విషయాలకు కాకుండా విజ్ఞానం, నైపుణ్యాల పెంపునకు ఉపయోగించు కోవాలని సూచించారు. ప్రకాశంనగర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన ‘మీ భద్రత -- మా బాధ్యత’ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్పీ, పోలీసు అధికారులు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విజయకృష్ణ జూనియర్ కళాశాల టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ, మహిళలు, విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకే వార్డు స్థాయి నుంచి ఈ కార్యక్రమాలను ప్రారంభించామని తెలిపారు. ఆకతాయిలు, బ్లేడ్ బ్యాచ్‌లు, మాదక ద్రవ్యాలకు బానిసైన యువకులు, అసాంఘిక కార్యకలాపాల వల్ల సమస్యలు ఎదురవుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి అందుతున్న ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ప్రభుత్వం, పోలీసు శాఖ పరంగా చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం లోమహిళల భద్రత కోసం ‘మహిళా రక్షక్’ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. విద్యార్థినులను వేధించినా, ట్రోల్ చేసినా, అనుమానా స్పదంగా వెంటపడినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్య ఎదురైన ప్రాంతం, వాహనం నంబర్ వంటి వివరాలను పోలీసులకు అందిస్తే తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యను మీలోనే దాచుకోకండి పోలీసులకు సమాచారం ఇవ్వండి సమస్యను వదిలేయకుండా అధికారుల దృష్టికి తీసుకురండి మీ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందన్నారు.

విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఇన్స్టాగ్రామ్, స్నాప్ చాట్ తదితర సోషల్ మీడియా వేదికలను అనవసర వివాదాలకు, ఇతరులను అవమానించేలా ఉపయోగించకుండా విద్య, విజ్ఞానం, కొత్త విషయాలను నేర్చుకునేందుకు వినియోగించాలని చెప్పారు. ఫ్యాబ్రికేటెడ్ న్యూస్, తప్పుడు సమాచారం ఎక్కువగా వస్తుంటుందని నిర్ధారించుకున్న తర్వాతే నమ్మాలన్నారు. చెడు స్నేహాలు, మాదక ద్రవ్యాలు, అనవసర వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాధ్యతా యుత పౌరులుగా పోలీసు శాఖను, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును సద్వినియోగం చేసుకోవా లన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విద్యార్థులు, యువత కూడా భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం, పోలీసు శాఖతో పాటు ప్రజల సహకారం అవసరమని చెప్పారు. రౌడీషీట్లు తెరవడంతో పాటు చట్టంపై భయం కలిగేలా కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

మహిళలు, బాలికలకు విద్య అందించడంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో పెరిగిందని ఎమ్మెల్యే వాసు అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, విద్యార్థినులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమల రంగాల్లో పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని, భవిష్యత్తులో యువతకు రాష్ట్రంలోనే మంచి అవకాశాలు అందుబాటు లోకి వస్తాయని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగు కేంద్రాల పరిశీలన

**పెన్ పవర్, ఉంగుటూరు, ఆగష్టు 18:**స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఉంగుటూరు మండలంలోని పోలింగు కేంద్రాల పరిస్థితిని అధికారులు పరిశీలిస్తున్నారు. ఎంపీడీవో జి. రాజ్ మనోజ్, తహశీల్దారు మద్రాపు సన్యాసిరావు, డిప్యూటీ ఎంపీడీవో గెడ్డం రమేష్‌బాబులు మూడు బృందాలుగా మండలంలోని పోలింగు కేంద్రాలను సందర్శిస్తున్నారు.

ఉంగుటూరు మండలంలో 27 పంచాయతీల పరిధిలో మొత్తం 278 పోలింగు కేంద్రాలు ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో 61,570 మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం పెరిగిన ఓటర్ల జాబితా ప్రకారం ఆ సంఖ్య 64,075కు చేరింది.






కాకర్లమూడి పోలింగు కేంద్రంలో వృద్ధులు, దివ్యాంగులు సులభంగా కేంద్రంలోకి వెళ్లేందుకు ర్యాంపు లేదని అధికారులు గుర్తించారు. అలాగే ఉంగుటూరులోని ఒక పోలింగు కేంద్రంలో కిటికీకి తలుపులు లేవని గుర్తించారు. ఇలాంటి సమస్యలను స్థానిక పంచాయతీ నిధులతో మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 22వ తేదీ నాటికి అన్ని పోలింగు కేంద్రాల పరిశీలన పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## పుల్లెల గోపీచంద్ కుమార్తె గాయత్రికి అర్జున అవార్డు.. క్రీడా పురస్కారాల పూర్తి జాబితా...

- 2025 సంవత్సరానికి గాను జాతీయ క్రీడా పురస్కారాలు
- మొత్తం 17 మంది క్రీడాకారులను వరించిన అర్జున పురస్కారం
- ఈ ఏడాది ఎవరికీ మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డు ప్రకటించని కేంద్రం
- చెస్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్, అథ్లెట్ తేజస్విన్ శంకర్‌కు కూడా అర్జున
- పలువురు కోచ్‌లకు ద్రోణాచార్య, క్రీడా ప్రముఖులకు జీవన సాఫల్య పురస్కారాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను జాతీయ క్రీడా పురస్కారాలను మంగళవారం ప్రకటించింది. భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపీచంద్ కుమార్తె గాయత్రిని ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు వరించింది. మహిళల డబుల్స్‌లో తన భాగస్వామి ట్రీసా జాలీతో కలిసి పుల్లెల గాయత్రి ఈ పురస్కారానికి ఎంపికైంది. వీరితో పాటు డెకాథ్లాన్ అథ్లెట్ తేజస్విన్ శంకర్, చెస్ ప్రపంచకప్ విజేత దివ్య దేశ్‌ముఖ్ సహా మొత్తం 17 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులను ప్రకటించారు. అయితే, ఈ ఏడాది దేశ అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డును ఎవరికీ ప్రకటించకపోవడం గమనార్హం.సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ (రిటైర్డ్) అరుణ్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఈ అవార్డుల జాబితాను విడుదల చేసింది. గత నాలుగేళ్లుగా నిలకడగా రాణిస్తూ, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించిన వారికి అర్జున అవార్డును ప్రదానం చేస్తారు. కామన్వెల్త్ క్రీడల్లో డెకాథ్లాన్‌లో పతకం గెలిచిన తొలి భారతీయ అథ్లెట్‌గా తేజస్విన్ శంకర్ చరిత్ర సృష్టించగా, ఫిడే మహిళల ప్రపంచ కప్ గెలుచుకుని దివ్య దేశ్‌ముఖ్ సంచలనం రేపారు. హాకీ క్రీడాకారుడు హార్దిక్ సింగ్ పేరు ఖేల్ రత్న కోసం పరిశీలనకు వచ్చినప్పటికీ, అతను పోటీ నుంచి తప్పుకోవడంతో ఈసారి ఎవరికీ ఈ పురస్కారం దక్కలేదని తెలిసింది.

సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు అరుమై నాయగంను అర్జున అవార్డు (జీవన సాఫల్యం) వరించింది. 1962 జకార్తా ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత జట్టులో ఆయన సభ్యుడు. కోచ్‌లకు ఇచ్చే ద్రోణాచార్య అవార్డులు ముగ్గురిని వరించాయి.

**అవార్డు గ్రహీతల పూర్తి జాబితా:**

అర్జున అవార్డు గ్రహీతలు (17 మంది)
తేజస్విన్ శంకర్, మహమ్మద్ అజ్మల్, ప్రియాంక గోస్వామి (అథ్లెటిక్స్)
ట్రీసా జాలీ, పుల్లెల గాయత్రి (బ్యాడ్మింటన్)
నరేందర్ బెర్వాల్ (బాక్సింగ్)
విదిత్ సంతోష్ గుజరాతీ, దివ్య దేశ్‌ముఖ్ (చెస్)
లాల్రెమ్సియామి, రాజ్‌కుమార్ పాల్ (హాకీ)
సుర్జీత్, పూజ (కబడ్డీ)
ధనుష్ శ్రీకాంత్, రుద్రాంశ్ ఖండేల్వాల్ (పారా షూటింగ్)
ఏక్తా భయాన్ (పారా అథ్లెటిక్స్)
అరవింద్ సింగ్ (రోయింగ్)
అఖిల్ షెయోరాన్ (షూటింగ్)
అర్జున అవార్డు (జీవన సాఫల్యం)
అరుమై నాయగం (ఫుట్‌బాల్)
ద్రోణాచార్య అవార్డు (కోచ్‌లు)
ఛోటే లాల్ యాదవ్ (బాక్సింగ్)
పర్వీర్ సింగ్ (అథ్లెటిక్స్)
నేహా నందకుమార్ చవాన్ (షూటింగ్)
జీవితకాల సాఫల్య పురస్కారం (ధ్యాన్‌చంద్ అవార్డు)
ధర్మేంద్ర సింగ్ యాదవ్ (బాక్సింగ్)
వీరేందర్ కుమార్ (రెజ్లింగ్)
రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్
ఆర్మీ పారాలింపిక్ నోడ్, పుణే

## 84కే 4 వికెట్లు.. మరో 288 రన్స్ చేస్తేనే లంక గెలిచేది.. లేకపోతే విజయం భారత్‌దే





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ వర్సెస్ శ్రీలంకల మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ నాలుగో రోజు ముగిసే సమయానికి టీమిండియా పూర్తి పైచేయి సాధించింది. ఆతిథ్య లంక జట్టు ముందు 372 పరుగుల భారీ లక్ష్యాన్ని పెట్టింది. ఇక ఇన్నింగ్స్ లో లభించిన 178 పరుగుల ఆధిక్యంతో నాలుగో రోజు బరిలోకి దిగిన భారత్, చివరకు శ్రీలంకను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టింది. లంక గెలవాలంటే ఇంకా 288 పరుగులు చేయాల్సి ఉండగా, టీమిండియాకు చారిత్రాత్మక విజయం సాధించడానికి కేవలం 6 వికెట్లు తీస్తే సరిపోతుంది. భారత జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో కొనసాగలేదు. క్రమశిక్షణతో కూడిన లంక బౌలింగ్‌కు వరుసగా ఇండియన్ బ్యాటర్లు వికెట్లు పారేసుకోవడంతో జట్టు 193 పరుగులకే ఆలౌట్ అయింది. అయినప్పటికీ, తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన 178 పరుగుల భారీ లీడ్ పుణ్యమా అని శ్రీలంక ముందు 372 పరుగుల టార్గెట్ ని ఉంచగలిగింది. గాలే పిచ్‌పై చివరి రోజు ఈ కొండంత స్కోరును ఛేజ్ చేయడం లంకకు కష్టమే అని చెప్పాలి.


**84/4 వద్ద నిలిచిన నాలుగో రోజు ఆట:**

లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆఖరి సెషన్‌లో భారత బౌలర్లు బ్రేకులు వేశారు. పక్కా ప్లానింగ్‌తో దాడి చేసిన టీమిండియా బౌలర్లు, లంక టాప్ ఆర్డర్‌ను దెబ్బతీస్తూ 4 కీలక వికెట్లను నేలకూల్చారు. వెలుతురు లేమి

కారణంగా 34 ఓవర్లు ముగిశాక నాలుగో రోజు ఆటను నిలిపివేసే సమయానికి శ్రీలంక 84 పరుగులకు 4 వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో కూరుకుపోయింది. ప్రస్తుతం క్రీజులో సోనల్ దినూష (25 రన్స్), ధనంజయ డి సిల్వా (31) నాటౌట్ గా కొనసాగుతున్నారు. కాగా మ్యాచ్ రేపటికి వాయిదా పడినప్పటికీ, విజయం మాత్రం దాదాపు భారత్ సొంతమైనట్లే కనిపిస్తోంది.

## గిల్‌క్రిస్ట్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేసిన పంత్.. టెస్టుల్లో 100 సిక్సర్లు పూర్తి!






**హైదరాబాద్ పెన్ పవర్:** భారత వికెట్‌కీపర్-బ్యాటర్ రిషభ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ సుదీర్ఘ ఫార్మాట్‌లో 100 సిక్సర్లు పూర్తి చేసుకున్న తొలి భారతీయ బ్యాటర్‌గా అరుదైన మైలురాయిని అందుకని రికార్డు పుస్తకాల్లో తన పేరును లిఖించుకున్నాడు. భారత్ ఆడుతున్న తాజా టెస్ట్ మ్యాచ్‌లో తన ట్రేడ్‌మార్క్ అటాకింగ్ షాట్‌తో ఈ ఘనత సాధించాడు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే 100 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు బాదిన నాలుగో బ్యాటర్‌గా పంత్ నిలిచాడు.

రిషభ్ పంత్ అటాకింగ్ శైలి ఎంత ప్రమాదకరమైనదో అతని గణాంకాలే చెబుతున్నాయి. టెస్టుల్లో ప్రతి 49 బంతులకు ఒక సిక్సర్ చొప్పున బాది పంత్ సంచలనం సృష్టించాడు. ఈ విషయంలో దిగ్గజ కీపర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ (ప్రతి 67 బంతులకు ఒక సిక్సర్) రికార్డును కూడా పంత్ సునాయాసంగా బ్రేక్ చేసేశాడు.

**ఒత్తిడిలోనూ పంత్ సూపర్ హాఫ్ సెంచరీ:**

తరచుగా విమర్శలు ఎదుర్కొనే పంత్, కష్టసమయంలో జట్టుకు కొండంత అండగా నిలిచాడు. మొదటి సెషన్‌లో భారత్ వరుసగా వికెట్లు కోల్పోయి కుప్పకూలే ప్రమాదంలో పడిన వేళ, పంత్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. ఈ క్రమంలోనే పంత్ తన టెస్ట్ కెరీర్‌లో 20వ అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. జట్టుకు టాప్ స్కోరర్‌గా నిలిచి, భారత జట్టు ఆధిక్యాన్ని 350 పరుగుల దాకా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాడు.

టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన విధ్వంసకర బ్యాటర్ల ఎలైట్ క్లబ్‌లో పంత్ చేరాడు. ఈ జాబితాలో టాప్-4లో ఉన్న ఆటగాళ్లు:
బెన్ స్టోక్స్ - 138 సిక్సర్లు
బ్రెండన్ మెక్‌కలమ్ -107 సిక్సర్లు
రిషభ్ పంత్ - 100వ సిక్సర్లు
ఆడమ్ గిల్‌క్రిస్ట్ - 100 సిక్సర్లు

## 2026లో రౌడీ దర్శనం లేనట్లేనా?





విజయ్ దేవరకొండ కమ్ బ్యాక్ మూవీ కోసం తన అభిమానులు చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. గీత గోవిందం విజయ్ చివరి క్లీన్ హిట్. ఆ తర్వాత తన సినిమాలన్నీ నిరాశపరిచాయి. గత ఏడాది వచ్చిన 'కింగ్డమ్'తో బలంగా పుంజుకుంటాడనే అంచనాలు కలిగాయి కానీ.. అది నిజం కాలేదు. ఆ సినిమా ఓ మాదిరిగా ఆడి వెళ్లిపోయింది.ఐతే విజయ్‌కి ఉన్న అదృష్టం ఏంటంటే.. ఎన్ని ఫ్లాపులు ఇచ్చినా తన ఫాలోయింగ్, మార్కెట్ అలాగే కొనసాగుతున్నాయి. క్రేజీ ప్రాజెక్టులు తన చెంతకు వస్తున్నాయి. గత ఏడాది అతను ఒకేసారి రెండు భారీ చిత్రాలను మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. అందులో ఒకటి రణబాలి కాగా.. ఇంకోటి రౌడీ జనార్ధన. వీటిలో మొదటిది సెప్టెంబరులో, రెండోది డిసెంబర్లో రిలీజ్ కావాల్సింది. రెంటికీ రిలీజ్ డేట్లు కూడా ఇచ్చారు. కానీ ఈ రెండూ అనుకున్నట్లుగా విడుదల కావట్లేదు.'రణబాలి' వాయిదా అని ఇంతకుముందే క్లారిటీ వచ్చేసింది. ఇప్పుడు 'రౌడీ జనార్ధన' సైతం డిసెంబరులో రిలీజ్ కాదని తెలుస్తోంది. 'రణబాలి' ముందే ఆలస్యం కాగా.. హీరోయిన్ రష్మిక మందన్నా గాయంతో మరింత లేట్ అవుతోంది. ఈ సినిమా షూట్ ఇంకా 30 శాతం దాకా మిగిలి ఉన్నట్లు సమాచారం. మరోవైపు 'రౌడీ జనార్ధన' వర్క్ 50 శాతం దాకా బ్యాలెన్స్ ఉందట. ఈ రెంటిలో ఏదీ ఈ ఏడాదిలో పూర్తయి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు లేదు. కాబట్టి రౌడీ దర్శనం కోసం 2027 వరకు ఎదురు చూడాల్సిందే. ఐతే వచ్చే ఏడాది ఈ రెంటితో పాటు మరో చిత్రంతోనూ విజయ్ ప్రేక్షకులను పలకరించే అవకాశముంది. రణబాలి, రౌడీ జనార్ధన వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే రిలీజ్ అవుతాయి. 'హాయ్ నాన్న' ఫేమ్ శౌర్యువ్‌తో అనౌన్స్ చేసిన సినిమాను సెకండాఫ్‌లో ప్రేక్షకుల ముందుకు తెచ్చే అవకాశముంది. కాబట్టి ఈ ఏడాది సినిమా లేకపోయినా.. వచ్చే ఏడాది విజయ్ అభిమానులను మూడు చిత్రాలతో మురిపించే ఛాన్సుంది.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965